17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,11 ఏప్రిల్ 2024


# తమ ఇంటి ఆడపడుచులా ఆదరిస్తున్నారు

## నర్సాపురం పార్లమెంటరీ పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి

**భీమవరం,మేజర్‌న్యూస్:** నరసాపురం వైయస్సార్సీపి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన నన్ను ఎవరికి వారు తమ ఇంటి ఆడపడుచుల ఆదరిస్తున్నారని గూడూరి ఉమాబాల తెలిపారు. భీమవరంలో విలేకరుల సమావేశంలో బుధవారం ఆమె మాట్లాడారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలో మొదటిసారిగా ఎంపీ స్థానాన్ని బీసీ మహిళ కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ప్రజా ఆమోదం మేరకే ముఖ్యమంత్రి జగన్ అత్యధికంగా ఉన్న బీసీలను గుర్తిస్తూ ఈ సీటు కేటాయించడం చేశారన్నారు. జగన్ ఏ నమ్మకంతో తనకు సీటు కేటాయించారో ఆ నమ్మకాన్ని ఖచ్చితంగా నిలబెట్టుకుంటానన్నారు. స్థానికంగా అందుబాటులో ఉండేలా భీమవరంలోనే ఉంటానన్నారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలోని తాగునీరు, ఆక్వా, బ్యాక్ కెనాల్ వాటర్ వంటి సమస్యలను పరిష్కరించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఒక స్థానాన్ని ఏర్పాటు చేసుకుంటా అన్నారు. మెడికల్ కళాశాల పనులను కూడా త్వరితన పూర్తయ్యేలా కృషి చేస్తా అన్నారు.


అన్ని వర్గాల ఓటర్లతో పాటు బీసీ ఓటర్లు కూడా తనను అక్కున చేర్చుకున్నారని ఆమె తెలిపారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా, జగన్ ఆలోచన అనుగుణంగా ముందుకు సాగుతానన్నారు.



# మెగా డీఎస్సీపై తొలి సంతకం







### వైసీపీ కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడం ప్రజల బాధ్యత
### రూ.10 ఇచ్చి రూ.100 దోచుకునే వైసీపీ పాలన కావాలా..?
### నాకు అనుభవం, పవన్ కు పవర్ ఉంది
### మంత్రి కారుమూరి వంటి ముదుర్ని ఎప్పుడూ చూడలేదు
### చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ధ్వజం

**తణుకు,మేజర్‌న్యూస్:**రాష్ట్రాన్ని గాడిన పెట్టడానికి కూటమి ప్రభుత్వం అవసరం,చీకటి పాలన అంతానికి ఓటు చీలకూడదని సంకల్పించిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని ప్రజాగళం సభలో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు.'టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి వేసే ప్రతి ఓటు రాష్ట్రాన్ని రక్షించుకునే ఓటు. వైసీపీ కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యత. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే మరోసారి మూడు పార్టీలు చేతులు కలిపాయి. నాడు విభజన కష్టాల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు మూడు పార్టీలు కలిశాయి. జగన్ కబంధ హస్తాల నుంచి కాపాడేందుకు మరోసారి చేతులు కలిపినట్టు' తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జగన్ ఇష్టానుసారం విధ్వంసం రచన చేసి రాష్ట్రాన్ని వెంటిలేటర్ మీదకు తెచ్చాడని, కొన ఊపిరి మీద ఉన్న రాష్ట్రానికి ఎన్డీఏ ప్రభుత్వం ఆక్సిజన్ లా పని చేస్తుందని తెలిపారు. శక్తినిచ్చి బతికించుకోవాలని ప్రజలను కోరారు. రాష్ట్రాన్ని బతికించుకోవడం కోసమే పవర్ ఉన్నపవన్ కళ్యాణ్, మోదీ , అనుభవం ఉన్న తాను కలిశామన్నారు. బుధవారం సాయంత్రం తణుకు నరేంద్ర మోదీ సెంటర్ లో నిర్వహించిన ప్రజాగళం సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో కలసి పాల్గొన్నారు. అంతకుముందు తనకు పట్టణంలోచంద్రబాబు,పవన్‌కళ్యాణ్‌రోడ్‌షో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ. "2019లో అధికారం ఇస్తే అభివృద్ధి చేశాం. ప్రతి క్షణం రాష్ట్రం కోసం తపించాం. రాజధాని కావాలని అమరావతిని మొదలు పెట్టాం. సాగు నీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చాం. పోలవరాన్ని 72 శాతం పూర్తి చేశాం. 11 కేంద్ర విద్యా సంస్థలు తెచ్చి పనులు చేశాం. 100కు పైగా సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం. ప్రతి కుటుంబానికి బాసటగా నిలిచాం. పెట్టుబడులు తెచ్చి ప్రతి కుటుంబానికి అండగా నిలిచాం.ఎన్నికలముందు పాద యాత్ర చేసిన జగన్ ప్రజల తల మీద చెయ్యి పెట్టాడు, బుగ్గలు నిమిరాడు. ముద్దులు పెట్టాడు. ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నాడు. ఇప్పుడు రాష్ట్రాన్ని బతికించుకోవాల్సిన పరిస్థితులు ఆసన్నమయ్యాయి. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసుకోవాలి.

- తరువాయి 2లో..

# అక్రమ నీటి వినియోగంపై పటిష్ట నిఘా

### -జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**కలిదిండి,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రస్తుత వేసవిలో త్రాగునీటి అవసరాలు దృష్టిలో పెట్టుకొని అక్రమ నీటి వినియోగాన్ని నిరోధించేందుకు పటిష్టమైన నిఘావుంచాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కలిదిండిలో చెరువుకు నీటిని నింపే విధానాన్ని పరిశీలించారు. అనంతరం 2 రోజుల్లో నీరు అందనున్న పోల్ రాజ్ కాల్వను ఆయన సందర్శించారు. కృష్ణానది నుంచి వస్తున్న నీటిని కేవలం త్రాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలన్నారు. కృష్ణానీరు కైకలూరు నియోజవర్గంలో 158 చెరువుల్లో నీరు నింపేందుకు విడుదల చేసిన నీరు సక్రమంగా ఆయా చెరువులకు చేరవేసే విషయంలో రెవిన్యూ, పంచాయితీ, ఆర్ డబ్ల్యుఎస్, ఇరిగేషన్, మత్స్యశాఖ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోను త్రాగునీటి అవసరాలకు మినహా అక్రమంగా పొలాలకు,చేపల,రొయ్యల చెరువులకు మళ్లింపు జరిగేందుకు ఎంతమాత్రం అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు.అదే విధంగా జిల్లాలోని ఆగడాల లంక,చెట్టున్న పాడు,మల్లవరం గ్రామాల్లో మంచినీటి చెరువులకు గోదావరి నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నీరు చేపల చెరువులకు మళ్లింపు కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.మంచినీటి కొరత, త్రాగునీటి ఎద్దడి వుంటే 9100121271 ఫోన్ నెంబరుకు తెలియజేయవచ్చన్నారు. కలెక్టర్ వెంట ఆర్ డబ్ల్యు ఎస్ఇఎన్. సత్యనారాయణ,ఏలూరు ఆర్డిఓ ఎన్ఎస్ కె.ఖాజావలి, ఇరిగేషన్, మత్స్య, తదితర శాఖల అధికారులు,ఉన్నారు.

## ముస్లింలకు జిల్లా కలెక్టర్ రంజాన్ శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ముస్లిం సోదర,సోదరీమణులకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. రంజాన్ పండగ శాంతి, సహనానికి ప్రతీకన్నారు. రంజాన్ పండగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## జిల్లా ఎస్‌పి రంజాన్ శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏలూరు జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి రంజాన్ శుభాకాంక్షలు తెలియజెసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రంజాన్ పండగ విశిష్టతను గురించి తెలియజేస్తూ శాంతి సహనానికి ప్రతీక అన్నారు. రంజాన్ పండగ నేపథ్యంలో ముస్లిం సోదర సోదరీమణులు సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో రంజాన్ పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించినారు.

## ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించాలి

### -పివోలు,ఎపివోలకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కళాశాలలో సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం భీమవరం నియోజకవర్గం ప్రిసైడింగు,సహాయ ప్రిసైడింగు అధికారుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఎన్నికల అధికారులకు ఎన్నికల ప్రక్రియ పై,హ్యాండు బుక్,మాన్యువల్, ఈవియంలపై శిక్షణ ఇచ్చారు. మాక్ పోల్ నిర్వహణ ప్రాముఖ్యతను,తదితర అంశాలను విపులంగా జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అవసరమైన అన్ని విషయాలను క్షుణంగా ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఏ ఇతర రాజకీయ పార్టీలకు సంబంధించిన వ్యక్తులు ఇచ్చిన వస్తువులు,ఆహార పదార్థాలను తీసుకోకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగు కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎన్నికల అధికారులు,సిబ్బంది సమన్వయంతో పని చేసి మంచి ఫలితాలు తీసుకురావాలని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్డీవో,ఆర్వో కె.శ్రీనివాసులు రాజు,పురపాలక సంఘ కమీషనరు యం.శ్యామల ,వీరవాసరం మండలాల పివోలు,ఏపివోలు పాల్గొన్నారు.

## 15న జెడ్‌పి స్థాయీ సంఘ సమావేశాలు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ 1 నుండి 7వ వరకు స్థాయీ సంఘ సమావేశాలు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఈనెల 15వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అమలుజరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్షించడం జరుగుతుందని సిఇఓ తెలియజేసారు.

# బిజెపిని సాగనంపండి

### -ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి
### -ఏలూరు జిల్లా ఆత్మీయ సమావేశంలో సిపిఐ రాష్ట కార్యదర్శి కె.రామకృష్ణ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కేంద్రంలో మతోన్మాద బీజేపీని,రాష్ట్రంలో టిడిపి,జనసేన, వైసీపీలను చిత్తుగా ఓడించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం ఏలూరు జిల్లా ఏలూరు నగరంలో శ్రీకాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో ఇండియా కూటమి పక్షాలతో ఆత్మీయ సమావేశం సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాని మోడీ మతాల మధ్య చిచ్చు పెడుతూ మరోసారి ఓట్లుదండుకునేందుకుమాయ మాటలతో ప్రజలను మోసగిస్తున్నారని విమర్శించారు. రాముడు పేరుతో రాజకీయాలు చేస్తూ లౌకిక తత్వానికి తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేజ్రీవాల్ అరెస్ట్ ఉదంతమే దీనికి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. మోడీ మరోసారి అధికారంలో వస్తే రాజ్యాంగాన్ని మార్చేసి, మనువాద సంస్కృతిని తీసుకొస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏలూరు పార్లమెంటు అభ్యర్థిని కావూరి లావణ్యను, ఏలూరు అసెంబ్లీ అభ్యర్థిగా బండి వెంకటేశ్వరరావును గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాన్య ప్రజల నడ్డి విరిచిన బిజెపి, వైసీపీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు.సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి,కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు రాబోయే ఎన్నికలలో బిజెపిని తరిమికొట్టడానికి ప్రజలు ఆలోచన చేసి ఏలూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కావూరి లావణ్య ను, అసెంబ్లీ అభ్యర్థి సిపిఐ నుండి బండి వెంకటేశ్వరరావును అత్యధిక మెజారిటీతోగెలిపించాలనికోరారు.ఏలూరుఅసెంబ్లీఅభ్యర్థిబండి వెంకటేశ్వరరావు,భారతబచావోనాయకులునాగేశ్వరరావు,అమ్‌ఆద్మీ నాయకులు, సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్ వందన సమర్పణ చేశారు.



# అబద్ధపు హామీలు ఇచ్చే చంద్రబాబు కూటమిని నమ్మొద్దు

### -ఎమ్మెల్యే ఆళ్ల నాని పిలుపు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి వలన ఇంటింటికి సంక్షేమం సచివాలయాల ద్వారా సాధ్యమయిందని, 95 శాతం సంక్షేమం అందుకుంటున్న ప్రజలకు ప్రతి కార్యకర్త ఇంటింటా తిరిగి వారికి గుర్తు చేసి, మరొక సారి భారీ మెజారిటీతో జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలని ప్రజలను కోరాలని కార్య కర్తలకు ఎమ్మెల్యే ఆళ్ల నాని పిలుపు నిచ్చారు. బుధవారం 34 డివిజన్ కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్,17 డివిజన్ కార్పొరేటర్ పాము పద్మ శ్యామ్యూల్ ఆధ్వర్యలలో కార్యకర్తల సమావేశంలోప్రసంగించారు.ఈసందర్భంగా కార్యకర్తలను ద్దేశించి ఆళ్లనాని మాట్లాడుతూ చంద్రబాబు అబద్ధపు హామీలు ఇస్తున్నాడని, గతంలో ఇచ్చిన హామీలు అమలు చెయ్యని మోసగాడు చంద్రబాబని, పూర్తిగా హామీలు అమలు చేసేది జగనన్న ప్రభుత్వమే నానిఅన్నారు.ఈసమావేశంలోజిల్లాబి.సి.సెల్‌అధ్యక్షులు ఘంటప్రసాద్, కోఅప్షన్ మెంబర్ ఎస్.ఎమ్.ఆర్.పెదబాబు,ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్లు గుసిదేశీ శ్రీనివాస్,ఎన్.సుధీర్‌బాబు ,ఏ.ఎమ్.సి.చైర్మన్ నెరుసు చిరంజీవి,మంచెం మైబాబు, స్థానిక నాయకులు సింహాద్రి సృజన్,బాలత్రిపురసుందరి,చింతలపూడి సత్యనారాయణ,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.34 డివిజన్‌లో 100 మంది తెలుగుదేశంపార్టీ నుండి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో పాము సామ్యూల్ ఆధ్వర్యంలో ఆళ్ల నాని సమక్షంలో చేరారు.



# జుత్తిగలో టిడిపి నేత రఘురామకృష్ణంరాజు ప్రత్యేక పూజలు

**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :**ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందిన జుత్తిగ గ్రామంలోని శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామి వారి దేవాలయంలో రచ్చబండ మీడియా ఫేమ్,టిడిపి నాయకులు,ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు బుధవారం ఉదయం ప్రత్యేక మన్యు పాసుపత హెూమం, మరియు అభిషేకం,బ్రహ్మశ్రీ బాబు నేతృత్వంలో పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ పూజారులు ప్రత్యేకంగా పూర్ణకంభంతో ఆహ్వానం పలికి ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు అందజేయగా,టిడిపి నాయకుడు వీరవల్లి సత్యనారాయణ, అభిమానులు పూదండలతో,దుస్సాలువాలతో సత్కరించి,దేవాలయ చిత్ర మెమొంటోలతో సత్కరించారు.ఈ సందర్భంగా మీడియాతో రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ జుత్తిగ ఆలయం త్రేతాయుగం నాటి ఒక విశిష్ట పురాతన దేవాలయంఅని ఐదు సంవత్సరాల క్రితం ప్రత్యేక పూజలు నిర్వహించి పార్లమెంటు సభ్యుడిగా ఎంపిక అయ్యానని,తిరిగి రానున్న ఎన్నికలలో అసెంబ్లీ గాని,పార్లమెంటు సభలో గాని ప్రవేశించడానికి ప్రత్యేక పూజలు నిర్వహించానని తెలుపుతూ, రుణ రోగ శత్రు నివారణ లింగం అని ప్రత్యేక పేరును కలిగి ఉన్న ఈ స్వామి ప్రత్యేకత. పశ్చిమ అభిముఖ లింగం, నదీత ఉత్తర వాహిని సత్ర కాశి సమ క్షేత్ర అని ప్రతీది కలిగిన శివ లింగానికి పూజలూ, అభిషేకాలు చేస్తారు.ఈ స్వామిని పళ్ళ రసాలతో అభిషేకిస్తే ముక్తిని పొందుతామని నమ్మకం ఉండడంతో మరొకసారి స్థానికుల ఆహ్వానంతో దేవాలయ దర్శనానికి వచ్చినట్లు తెలిపారు.ఎంపీ రఘురామకృష్ణంరాజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను స్థానిక టిడిపి నాయకుడు వీరవల్లి సత్యనారాయణ నేతృత్వంలో పర్యవేక్షించగా,పెద్ద ఎత్తున టిడిపి,జనసేన నాయకులు,అభిమానులు హాజరై, ఎంపీ రఘురామకృష్ణంరాజుతో ఫోటోలు దిగటానికి పోటీపడ్డారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు గొలుగూరి శ్రీనివాసరెడ్డి,కొవ్వూరి సోముభాస్కర్ రెడ్డి,వీరవల్లి రాంబాబు,లక్ష్మణ్ రెడ్డి,గుత్తులు ఎర్ర అబ్బులు,పులగం పద్దిరెడ్డి,నల్లిమిల్లి నర్సిరెడ్డి,వీరవల్లి నరసింహమూర్తి,అమ్మి రెడ్డి,సానబోయిన ప్రసాద్,దండు రామరాజు,జనసేన నాయకుడు షేక్ అలీ,ఆయా గ్రామాలనుండి టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## చెక్ పోస్టులలో తనిఖీలు పక్కాగా చేపట్టాలి

### -24 గంటలు అప్రమత్తంగా ఉండాలి
### -ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం మండలం లోసరి వద్ద బోర్డరు చెక్ పోస్టును ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రిజిస్టర్లులను పరిశీలించి, స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్‌కి దిశా నిర్దేశం చేశారు. నగదు, మద్యం, తదితర పట్టుకున్న వాటిని పక్కగా నమోదు చేయాలన్నారు.తనిఖీల ప్రక్రియను వీడియో రికార్డింగు చేయాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు లేకుండా నగదు, మద్యం, విలువైన బహుమతులు, తదితరవాటిని తరలిస్తే సీజ్ చేసి, ఖజానాలో భద్రపరిచేందుకు సంబంధిత అధికారులకు అప్పగించాలన్నారు. సీజ్ చేసిన నగదు, వస్తువులకు సరైన రసీదు అందించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి ప్రలోభాలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన నిరంతర నిఘా ంచాలని ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా ఆదేశించారు. తొలుత ప్రత్యేక సాధారణ పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా ను జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, ఎక్సైజ్, పోలీసు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పోలింగ్,ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్‌పి





**కైకలూరు,మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలు - 2024 నిర్వహణ కొరకు మణుగూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలన చేసి ఎన్నికల నిర్వహణ కొరకు ఉన్న సదుపాయాలను గురించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి కైకలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రం,స్ట్రాంగ్ రూములను ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ క్రమంలో ఈ.వి.ఎమ్,ఇతర అనుబంధ యూనిట్లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద కట్టుదిట్టమైన భద్రతతో పాటు, 24/7 గంటలు కాస్టింగ్ జరిగేలా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులకు తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు ఇచ్చరు. అనంతరం కైకలూరు టౌన్, కైకలూరు రూరల్ అధికారులతో జిల్లా ఎస్పీ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ వరకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీతో పాటు డిఎస్పి ఈ శ్రీనివాసులు,ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు ,కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు,కైకలూరు రూరల్ సీఐ బి.కృష్ణ కుమార్,మండవల్లి ఎస్ఐ రామచంద్ర రావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి మాదేపల్లి గ్రామంలో ఏర్పాటు చేయబడిన చెక్పోస్టును ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.

## రంజాన్ శుభాకాంక్షలుతెలిపిన ఆళ్లనాని



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నెల రోజుల ఉపవాస దీక్షలతో ప్రత్యేక ప్రార్ధనలతో అల్లా ఆశీస్సులు ప్రజలకు శాంతి,సుఖ, సౌక్యాలు కలగాలని మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ల నాని కోరారు. ప్రార్ధనలు చేసిన ముస్లిం సోదరి, సోదరులకు హృదయ పూర్వక 'రంజాన్ శుభాకాంక్షలు' అని తన ప్రకటన ద్వారా తెలియజేసారు.

సూర్య
పశ్చిమ గోదావరి
గురువారం
11 ఏప్రిల్ 2024



## చిన్న వెంకన్న దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు గోపాల్ కృష్ణారావు, వెంకటరమణ




**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:**ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి గోపాలకృష్ణారావు,మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి డి వెంకటరమణ,ఆలయానికి సందర్శించారు.ఆలయ అధికారులు పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు ప్రథమలు అనంతరం స్వామి వార్లను పద్మావతి, ఆండాళ్ అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో పండితులు వేద ఆశీర్వచనం పలికి స్వామివారి శేష వస్త్రాన్ని స్వామివారి జ్ఞాపికను సమర్పించారు.ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు,నటరాజ్, స్వామి వారి జ్ఞాపకను ప్రసాదాలను అందించారు.ఈ క్రమంలో స్థానిక ఆలయ సూపరింటెండెంట్,రమణ రాజు,సుబ్రహ్మణ్యం, స్థానిక తాసిల్దార్,ఎస్ ఐ సతీష్, సిబ్బంది వున్నారు.

## నాయకర్ కు మద్దతుగా నాయుడు అభిమానులు



నర్సాపురం రూరల్,: మండలం లోని కొప్పర్రు గ్రామంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేఅభ్యర్థి బొమ్మిడి నాయకర్ కు మద్దతుగా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అభిమానులు బుధవారం ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ఉమ్మడిఅభ్యర్థులకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. అధికార వైసిపి రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేసిందని, వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కరమనాయుడు, మల్లాది మూర్తి, నందా రామకృష్ణ, గుడాల సునీత తదితరులు పాల్గొన్నారు.

## మద్యం నాటుసారా,నగదు అక్రమ రవాణాకు చెక్ పెట్టాలి



### -సెబ్ ఎస్పి ఎన్.వి.ఎస్ మూర్తి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎన్.వి.ఎస్ మూర్తి (మంగళగిరి) బుధవారం జిల్లాపోలీస్ ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరంలో ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో ఇప్పటి వరకు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో తీసుకుంటున్న చర్యలు గురించి సమీక్షించారు.జిల్లాలో స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు ఇప్పటి వరకు జిల్లాలో తీసుకున్న చర్యల గురించి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు వివరించారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సమర్ధవంతంగా ఎలక్షన్ కమిషన్ నియమ నిబంధనలు అనుసరించి విధులు నిర్వహించాలి అని స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో సూపర్డెంట్ ఎన్.వి.ఎస్.మూర్తి అన్నారు. రాష్ట్ర ,జిల్లా సరిహద్దు ప్రాంతాలలో ఏర్పాటు చేయబడిన చెక్పోస్టుల వద్ద,ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తూ మద్యం నాటుసారా,నగదుఅక్రమరవాణా జరగకుండా తనిఖీలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిఎస్పి కె.జనార్దన్ నాయుడు,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ గణపతి రావు, స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్,ఏలూరు జంగారెడ్డిగూడెం చింతలపూడి నూజివీడు పోలవరం కైకలూరు స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు,స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో డిస్టిక్ టాస్క్ ఫోర్స్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీవై పార్టీ అభ్యర్థిగా న్యాయవాది ఆకుల

### స్థానికత నినాదంతో ఎన్నికల బరిలోకి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** బీసీవై పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల వెంకటస్వామి పోటీలో దిగనున్నారు. ఈ మేరకు బుధవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంను స్థానికేతర్లు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ముదునూరి ప్రసాదరాజు నరసాపురంలో శంకుస్థాపన చేసిన మెడికల్ కాలేజీని పాలకొల్లు నియోజకవర్గం తరలించారని, రాష్ట్రంలోని అన్ని డివిజన్ కేంద్రాలను జిల్లా కేంద్రాలుగా ప్రకటిస్తే, నర్సాపురంలో ఉండవలసిన జిల్లా కేంద్రం భీమవరం వెళ్లిపోవడానికి ప్రసాద రాజు కారణమన్నారు. ఇక్కడ జనసేన ఇన్చార్జిగా ఉన్న బొమ్మిడి నాయకర్ కూడా స్థానికేతరుడు అవ్వడం వల్ల ఈ విషయాలను అడ్డుకోలేదని ఆయన అన్నారు. స్థానికులు ఇక్కడ పోటీ చేసి గెలుపొందాలని ఉద్దేశంతో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ రాష్ట్రంలో 32 నియోజకవర్గాలకు అభ్యర్థులను నిల్పగా, నర్సాపురంలో సర్వే చేయించి బలమైన వ్యక్తిగా ఉన్న నాకు టికెట్ కేటాయించారని వెంకటస్వామి అన్నారు. త్వరలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ప్రజలలోకి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తానన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పార్టీ స్థాపించి సంచలనం సృష్టించిన కాన్సీరామ్ వారసుడుగా రామచంద్ర యాదవ్ స్థాపించిన పార్టీ దేశవ్యాప్తంగా అధికారంలోకి వస్తుందన్నారు. నరసాపురంలో అధికార వైసిపి, తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీ అభ్యర్థులను సమానంగా ఎదుర్కొని సత్తా చాటుతానని వెంకటస్వామి తెలిపారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే జిల్లా కేంద్రాన్ని నరసాపురం తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఆకుల జయ కళ్యాణి, పార్టీ నాయకులు శివ కృష్ణ, లోకేష్తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపి ఆర్ఆర్ఆర్



**నర్సాపురం,మేజర్ న్యూస్:**నర్సాపురంపార్లమెంటసభ్యులు కనుమూరు రఘురామకృష్ణరాజుపెద్ద అమిరంలోని తన స్వగృహంలో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు.బుధవారం ఉదయం 8:45 గంటలకు ఆయన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

## ఎన్నికల పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలి

### ఆర్డీవో అచ్యుత అంబరీష్




**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మే నెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆర్డీవో అచ్యుత అంబరీష్ అన్నారు. బుధవారం స్థానిక వైయన్ కళాశాలలో పిఓ, ఏపీఓ లకు ఈ సందర్భంగాఅవగాహన కల్పించారు.ఎన్నికలలో ఎటువంటి పొరపాట్లు రాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదానానికి లక్ష విరాళము



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళం సమర్పించిన భక్తులు పెదపాడు గ్రామానికి చెందిన గారపాటి శ్రీహరి నారాయణ దంపతులు బుధవారం ఉదయం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తమ పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం ఆలయ ఆఫీస్ వద్ద గారపాటి సీతా మనోహరం పేరున నిత్య అన్నదాన పథకానికి 1లక్ష 116 రూపాయలు విరాళాన్ని అందించారు.సూపర్డెంట్ వేదాంతం గిరిజారాణి దాత కు అన్నదానం బాగుండును శ్రీవారి ప్రసాదాలను అందించి దాతను అభినందించారు.

## ఎన్నికల నిర్వహణ సన్నద్ధతను పరిశీలించిన రామ్ మోహన్ మిశ్రా



**భీమవరం,మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లాలో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతను పరిశీలించేందుకు బుధవారం స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా భీమవరం విచ్చేసారు తొలుత కలెక్టరేటులో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్వహణ తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియా లో ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం,వాటి పరిష్కార తీరును ఆరా తీశారు.జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ సంబందించిన వివరాలను తెలియజేస్తూ మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలు, పిర్యాదులకు సంబందించి వివరాలు కంట్రోల్ రూమ్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు చేరవేయ బడుతుందని పిమ్మట అందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. తొలుత స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా కు జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల లోసరి చెక్ పోస్ట్ వద్ద స్వాగతం పలికారు. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా జాయింటు కలెక్టర్ సి వి ప్రవీణ్ ఆదిత్య, డిఆర్ఓ జె.ఉదయభాస్కర రావు స్వాగతం పలికారు.

## మెగా డీఎస్సీపై తొలి సంతకం

1పేజి తరువాయి



రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చుకోవాలి. ఇవన్నీ జరగాలంటే కేంద్రంలోని మోదీ సహకారం అవసరం. అప్పుడే శిధిలమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టగలం.రాష్ట్రంకోసమేకూటమిగా ఒక్కటయ్యాం.ఇందులో మాకు ఎలాంటి స్వార్ధం లేదు.

**గంజాయి పాలనకావాలా?**
**యువతకు ఉద్యోగాలు కావాలా?**

ప్రతి ఇల్లు, ప్రతి పౌరుడు ఆలోచించాలి. మీకు విధ్వంస పాలన కావాలా? అభివృద్ధి కావాలా? సంక్షేమ పాలన కావాలా? సంక్షోభ పాలన కావాలా? బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి పాలన కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? నడుములు విరిగే రోడ్లు కావాలా? రహదారుల భద్రత కావాలా? పది ఇచ్చి వంద దోచేసే దొంగలు కావాలా? మీ సంపద పెంచే కూటమి కావాలా? సచివాలయాలు తాకట్టు పెట్టి అప్పులు చేసే పార్టీలు కావాలా? సంపద సృష్టించే పార్టీలు కావాలా? ధరల బాదుడు కావాలా? దోపిడి లేని పథకాలు కావాలా? ఆడపడుచులు ఆలోచించండి. మందు బాబులు మీరు అనారోగ్యం పాలు కావాలో ఆలోచించుకోండి. దళితుల్ని చంపి డోర్ డెలివరీ చేసే నాయకులు కావాలా? ఎస్సీలకు ఇన్నోవా కార్లు ఇచ్చి ఆర్థిక చేయూత ఇచ్చే పాలన కావాలా? ప్రతి అంశంపై ప్రతి ఇంటిలో చర్చ జరగాలి.

**రాష్ట్రంలో బాగుపడింది ఒక్క జగన్ మాత్రమే**

పేదల మనిషిని అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి.. పేదల ఆస్తులు దొంగిలించిన ఏకైక వ్యక్తిగా నిలిచాడు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఒక్క పేదవాడైనా బాగు పడ్డాడా? ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ఆదాయం పెరిగిందా? అప్పులు పెరిగాయా? ఈ రాష్ట్రంలో బాగుపడింది ఒక్క జగన్ మాత్రమే. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలిచే బాధ్యత ఇస్తే.. ప్రజల ఆస్తులు కొల్లగొట్టే ఆలోచనలు జగన్ చేశాడు. ప్రతిపక్షాల గొంతునొక్కేయడానికి జీవో నంబర్ 1 తెచ్చాడు. గడచిన ఐదేళ్లలో అక్రమ కేసులు, అరెస్టుల, కూల్చివేతలు, దాడులు, కబ్జాలతో రాష్ట్రాన్ని రావణకాష్టం చేసిన వైసీపీని బూడిద చేసే సమయం ఆసన్నమైంది. మే 13వ తేదీన మీరంతా స్వేచ్ఛగా ఓటు వేయండి. ఆలోచన చేసి మీ బిడ్డల భవిష్యత్తు కోసం ఓటు వేయండి. కులం, మతం కాదు రాష్ట్రమే ముఖ్యంగా ఓటు వేయండి. మీరిచ్చే తీర్పుతో తాడేపల్లి కోట బద్దలవ్వాలి. జగన్ ఒక ఫేక్ ఫెలో. సోషల్ మీడియాని చూస్తే అది అర్ధం అవుతుంది. ఇంత అన్యోన్యంగా ఉంటున్న పవన్ కళ్యాణ్ కి, మాకు మధ్య గొడవలు పెట్టే ప్రయత్నం చేశాడు. రాష్ట్రంలోకి ఫేక్ ఫెల్లోస్ బోగస్ వ్యక్తులు వచ్చారు. వారిని నమ్మితే ఇబ్బంది పడతాం. వాస్తవాలు మాత్రమే నమ్మండి.

**వాలంటీర్లు.. రాజీనామా చేయొద్దు..**మేము కూటమి తరపున నిర్ధిష్టమైన అజెండాతో వస్తున్నాం. మా ఆడబిడ్డల్ని శక్తివంతంగా చేసే బాధ్యత మాది. సూపర్ సిక్స్ తీసుకువచ్చాం. యువత మొత్తం మా వైపే ఉన్నారు. మీ రుణం తీర్చుకుంటాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చే బాధ్యత తీసుకుంటాం. జగన్ వస్తున్నాడంటే పారిశ్రామికవేత్తలు పారిపోతారు. మేము వస్తున్నామంటే రాష్ట్రానికి తిరిగి వస్తారు. తణుకులో హైటెక్ సిటీ లాంటి టవర్ నిర్మాణం చేస్తాం. ఇంటింటికీ మంచినీరు, బీసీలకు రక్షణ చట్టం తెస్తాం. ఎలాంటి ఆంక్షలు లేకుండా పేదలకు రూ. 4 వేల ఫించన్ ఇచ్చే బాధ్యత మాది. ఒక నెల తీసుకోకపోతే మరుసటి నెలలో ఇస్తాం. బీసీలకు 50 సంవత్సరాలకే ఫించన్ ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. వికలాంగులకు రూ. 6 వేల ఫించన్ ఇస్తాం. కూటమి ప్రభుత్వంలోనూ వాలంటీర్ వ్యవస్థ ఉంటుంది. ఎవ్వరూ తప్పుడు పనులు చేయొద్దు. మీ జీతం రూ. 10 వేలకు పెంచే బాధ్యత మాది. రాష్ట్రంలో వాలంటర్ వ్యవస్థే లేదని ధర్మాన చెబుతున్నారు. ఎవరూ రాజీనామా చేయొద్దు మీకు మేము అండగా నిలుస్తాం. మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం పెడతాం. యువతకు ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటాం.

**మంత్రి కారుమూరి లాంటి ముదుర్ని జీవితంలో చూడలేదు**

టీడీఆర్ బాండ్స్ స్కాములో రూ. 850 కోట్ల స్కామ్ చేశాడు. మరికొంత మంది వైసిపి వాళ్లు దీన్ని ఆదర్శంగా తీసుకున్నారు. పేదల ఇళ్ల పేరిట స్థలాలు కొని అవే స్థలాలు ప్రభుత్వానికి అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఇళ్ల స్థలాల పేరు చెప్పి ఇంటికి రూ. 30 వేల కొట్టేశారు. కారుమూరి కారుమూరు కొడుకుని చిత్తుగా ఓడించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. పౌరసరఫరాల మంత్రిగా బియ్యం కాకినాడ పోర్టుకు దొంగ రవాణా చేసి డబ్బులు కొట్టేస్తాడు. వారాహి యాత్ర విజయాన్ని జీర్ణించుకోలేక జనసైనికుల మీద దాడి చేశారు. పవన్ కళ్యాణ్ కన్నెర చేస్తే నువ్వు ఎక్కడుంటావు. నువ్వు చేసిన తప్పులన్ని ఎక్కడున్నా పట్టుకొస్తాం. తడిచిన ధాన్యం కొనమంటే రైతుల్ని దుర్భాషలాడతాడు ఈ ఎర్రిపప్ప. ఈ ఎర్రిపప్పకు బుద్ధి చెప్పడానికి రైతులు సిద్ధంగా ఉండాలి. 2014లో టీడీపీ, బీజేపీ కలిసి పోటీ చేశాయి. పవన్ కళ్యాణ్ మద్దతు ఇస్తే జిల్లాలో 15కి 15 సీట్లు గెలిపించారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ , టీడీపీ, బీజేపీ కలసి మరోసారి వచ్చాం. వైసీపీకి డిపాజిట్లు గల్లంతవడం ఖాయం. ఈ సారి యువత కన్నెర్ర చేస్తే జగన్ లండన్ పారిపోతాడు. మూడు పార్టీల కార్యకర్తలు 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు స్థానాల్లో మూడు పార్టీల అభ్యర్థులను సొంత అభ్యర్థులుగా భావించి గెలిపించాలి" అన్నారు.ఈ సభలో తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ, నరసాపురం లోక్ సభ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ మూడు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బీసీలంతా వైఎస్సార్‌సీపీకే మద్దతు పలుకుతున్నారు

### : మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

### వైఎస్సార్ సీపీలోకి భారీగా శెట్టిబలిజలు



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** బీసీలంటే ఓటు బ్యాంకు కాదు,బ్యాక్‌బోన్ అంటూ వారి సంక్షేమానికి అండగా ఉండడమే కాకుండా, రాజకీయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించడంతో బీసీలంతా వైఎస్సార్ సీపీకే మద్దతు పలుకుతున్నారని మాజీ మంత్రి,వైఎస్సార్‌సీపీజిల్లాఅధ్యక్షుడుచెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలం పితానివారి పాలెం నుంచివందలాదిమందిశెట్టిబలిజలు బుధవారం తూర్పుపాలెంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి శ్రీరంగనాథరాజు సాధరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. పితాని వారి పాలెం నుంచి సంఘ పెద్దలతో సహా శెట్టిబలిజ సంఘాల నాయకులు అందరూ మూకుమ్మడిగా వైఎస్సార్ సీపీలో చేరడంతో టీడీపీకి షాక్ తగలింది.

వెలగలేరు నుండి:పెనుమంట్ర మండలం వెలగలేరు గ్రామం నుంచి తోలు బొమ్మలాట కళాకారులు బుధవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలసి వైఎస్సార్ సీపీలో చేరారు.ఈ కార్యక్రమంలో విద్య వసతుల కార్పోరేషన్ డైరక్టరు కొవ్వూరి వేణు మాధవ రెడ్డి, సురేష్‌రెడ్డి, చెట్టూరి ఆదిమూర్తి, సత్తి శ్రీనాగుప్రసాద్ రెడ్డి, మండ సత్యనారాయణరెడ్డి, శివంగుల దుర్గారావు, నేదూరి జీవరత్నంలు పాల్గొన్నారు.

## పంట కాలువలను పరిశుభ్రంగా ఉంచండి

### సర్పంచ్ మేరీ నవరత్నకుమారి



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** మంచినీటి కాలువలను శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత గ్రామ ప్రజలందరికీ పై ఉందని సర్పంచ్ నవరత్నకుమారి అన్నారు. గత 15 రోజులుగా పంట కాలువలను శుభ్రం చేస్తున్న పనులను ఆమె పరిశీలించారు. పంట కాలవల ప్రక్కన నివాసాలు ఉంటున్న కుటుంబాల వారు చెత్త, చెదారం, కుళ్ళిన పదార్థాలు, క్యారీ బ్యాగులు పంట కాలవుల్లో పడేయటం అంతేకాకుండా డ్రైనేజీ పైప్ లైన్ పంట కాలువలో పెట్టడం అలాగే మద్యం సీసాలు డిస్పోస్ గ్లాసులు కాలవలో కుప్పలు తెప్పలుగా ఉండడం చూసి ఆమె దిగ్భ్రాంతికి గురి అయ్యారు. కాలవలో వేల సంఖ్యలో క్యారీ బ్యాగులు గుర్రపు డెక్కగడ్డి ,చెత్త చదారాలతో అర్థవస్తంగా ఉంటే ఇరిగేషన్ ఏఈ,డిఈలు తమకు ఏమాత్రం పట్టనట్టుగా సాధ్యం చూస్తున్నారని వీరిపై త్వరలోనే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తానన్నారు. ఈ విషయమై అధికారులకుతెలియ చేద్దామంటే కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల ప్రజలు ఎక్కువమంది ఈ నీటిని ఫిల్టర్ చేసుకుని త్రాగునీరుగా ఉపయోగిస్తారని కాలువ గట్టుపై నివాసముంటున్న ప్రజలు వ్యర్థ పదార్థాలను కాలువలోకి వెయ్యవద్దని విజ్ఞప్తి చేశారు. పైన కృష్ణా నది నుండి దిగువకు నీరు వస్తున్న నేపథ్యంలో మంచినీటిని చెరువుల్లో నింపి వేసవి నీటి ఎద్దడి లేకుండా ఫిల్టర్ బెడ్స్ బాగు చేస్తున్నానని ఆమె తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ సానిటరీ ఇన్స్పెక్టర్ పివి శ్యామలరావు, జూనియర్ అసిస్టెంట్ఎం.రవికుమార్,సిబ్బందిబిఅశోక్,శివ,బిఅనిల్ పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

## వైసీపీ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు



**పాలకోడేరు,మేజర్‌న్యూస్:**సాధారణంగా ఒక రాజకీయ పార్టీ ర్యాలీ నిర్వహిస్తే ఆపార్టీ కార్యకర్తలు హాజరు అవ్వడం సహజం కానీ బుధవారంనాడు పాలకోడేరు మండలంలో గొల్లలకోడేరు సంజన అపార్ట్మెంట్ నుండి ఉండి వైసీపీ అభ్యర్థి పివిఎల్ నరసింహరాజు నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమా బాల టాప్ లేని జీప్ లో ఊరేగుతూ గొల్లలకోడేరు గరగపర్రు , మైపా, కోరుకోల్లు , మొగల్లు , పాలకోడేరు , వెంద్ర, శృంగవృక్షం , పెన్నాడ , గొరగనమూడి , విస్సాకోడేరు, కుముదువల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.పలువురు ఈ ర్యాలీని వైసీపీ విజయాన్ని కాయం చేసినట్లే అనిపించింది అని వ్యాఖ్యానించారు.ఈ ర్యాలిలో పెద్ద సంఖ్యలో కార్లు , బైక్లతో ప్రజలు పాల్గొని జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.ఈ ర్యాలీలో మండలంలో గ్రామాల్లోని ప్రజలు దారిపొడవునా పివిఎల్‌కు ఉమా బాలకు నీరాజనాలు పడుతూ గ్రామస్తులు వెన్నంటి ఉండి ర్యాలీని విజయవంతం చేశారు అనంతరం పివిఎల్ మాట్లాడుతూ తమ నాయకుడు వైఎస్జగన్మోహన్రెడ్డి 175 స్థానాల్లోనూ 175 మంది అభ్యర్థులను ప్రకటించే ప్రచారంలో దూసుకుపోతుండగా టీడీపీ మాత్రం నియోజకవర్గంలో అయోమయంలో పడింది అన్నారు.ఉదయం ఒకరు మధ్యాహ్నం ఒకరు సాయంత్రం మరొకరు అంటూ అభ్యర్థులను తెరపైకి తెచ్చి టీడీపీ కార్యకర్తలను గందరగోళంలో ముంచేశారు అని ఎద్దేవా చేసారు దానితో కార్యకర్తలు విసుగుపోయి వైసీపీ పార్టీలోకి వెల్లువలా వస్తున్నారు అని అన్నారు.ఈ ర్యాలీలో ఎంపీపీ భూపతిరాజు సత్యన్నారాయణ రాజు , సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షులు భూపతిరాజు వంశీకృష్ణరాజు,పెనుమత్స శ్రీనివాస రాజు , చేకూరి రాజా నరేంద్ర వర్మ , బొల్ల శ్రీనివాస్ , జంగం సూరిబాబు , వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులను ఓట్లు అభ్యర్థించిన కాంగ్రెస్ అభ్యర్థి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కానూరి ఉదయ భాస్కర కృష్ణ ప్రసాద్ బుధవారం ముస్లిం సోదరులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులను మసీదులో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యమని, అన్ని మతాలకు ప్రాధాన్యతనిస్తూ లౌకిక దేశాన్ని కాంగ్రెస్ పార్టీ యే పరిరక్షిస్తుందని ఆయన అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ గణ సాధిస్తుందని, ఇప్పటికే అనేక రాష్ట్రాలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పరాజ్యమైనట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న తనకు ఓట్లు వేసి గెలిపించాలని మండలంలోని కొప్పర్రు గ్రామంలో ప్రజలను కోరారు.ఈకార్యక్రమంలో మల్లెపూడి శ్రీనివాస్, సోడదాశి శ్రీధర్, గుబ్బల కృష్ణారావుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వీకి పుల్లాభొట్ల పురస్కారం



**పెనుగొండ, మేజర్‌న్యూస్:** పెనుగొండకు చెందిన కవి, కథా, వ్యాస, నాటక రచయిత ఎం.ఆర్.వి. సత్యనారాయణ మూర్తి ఉగాది రోజున ఏలూరులో 'పుల్లాభొట్ల' పురస్కారం అందుకున్నారు. బుధవారం మూర్తి పెనుగొండలో విలేకరులతో మాట్లాడుతూ, ఏలూరు సాహిత్య మండలి కళా మండపంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ శ్రీమతి పిల్లంగోళ్ళ లక్ష్మి ఈ పురస్కారాన్ని అందజేసారని అన్నారు. ఏడు వందలకు పైగా రచనలు చేసి, 24 పుస్తకాలు ప్రచురితం కావడం అభినందనీయమని వక్తలు కొనియాడారు.కళారత్న, అంతర్జాతీయ నాట్య కళాకారులు కె.వి.సత్యనారాయణ, జిల్లా రిజిస్ట్రార్ లంక వెంకటేశ్వర్లు,గరికపాటి కాళిదాసు, సాహిత్య మండలి కార్యదర్శి, పి.పురుషోత్తం, డాక్టర్ కె.అరుణ తదితరులు వేదికపై ఉన్నారు.పుల్లాభొట్ల శ్రీరామ మూర్తి కుటుంబ సభ్యులు సత్కారంతో పాటు ఐదువేల రూపాయల నగదు అందజేసారని మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మూర్తికి స్థానిక ప్రముఖులు డాక్టర్ కె.రామచంద్ర రాజు తదితరులు అభినందనలు తెలిపారు.

## స్వతంత్ర అభ్యర్థి శివ ఇంటింటా ప్రచారం



**కాళ్ళ, మేజర్‌న్యూస్:** ప్రజా అవసరాలు గుర్తించి పరిష్కార దిశగా పనిచేస్తానని మాజీ ఎంఎల్‌ఏ వెటుకూరి వెంకట శివరామరాజు అన్నారు.బుధవారం కాళ్లమండలం కోణాలపల్లి, కాళ్ళ,కోమటి గుంట గ్రామాలలో శివ విస్తృత ప్రచారం చేసారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తాను ఎంఎల్‌ఏ గా ఉన్న సమయంలో విద్యుత్ కొరకు పోరాటం చేసి నిరంతర విద్యుత్ సాధించానని గుర్తు చేసారు.ప్రస్తుతం ఆక్వా రంగం పరిస్థితి రైతులకు బారంగా మారిందన్నారు. తానుగెలిచిన వెంటనే ఆక్వా రైతుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా మహిళల అభివృద్ధికి, యువత ఉపాది కొరకు పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో వేగేశ్న బాల గణపతి వర్మ, కాళ్ల సర్పంచ్ బందా విజయ్, అల్లూరి అచ్యుతరామరాజు మంతెన శ్రీరామరాజు, గేదెల జాన్, కొప్పినీడి గణపతి, వేగేస్న కాశీరాజు, కడలి దుర్గాప్రదీప్, గుల్లపల్లి జోగయ్య, పెద్ద సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి నేత వలవల బాబ్జి పరామర్శ

**పెంటపాడు,మేజర్ న్యూస్:** కస్పా పెంటపాడు గ్రామ వాస్తవ్యులు బంగారు వెంకటేశులు ఇటీవల మరణించిన కారణంగా వారికుమారుడు రాంబాబుని వారికుటుంబ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వలవల బాబ్జి పరామర్శించారు. పెంటపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు,తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గంధం సతీష్, కస్పా పెంటపాడు గ్రామ సర్పంచ్ పీతల సత్యనారాయణ ,పంతం శేఖర్, ఇమ్మంది లక్ష్మయ్య ,ఆదిరెడ్డి శివ, డొంక శ్రీను, అల్లాడి వెంకట్రావు, నక్క ఏసు, తదితరులు పాల్గొన్నారు.



## ధూషించడం..మభ్యపెట్టడం చంద్రబాబు నైజం

**పెనుగొండ,మేజర్‌న్యూస్:**దూషించడం.. మభ్యపెట్టడం చంద్రబాబు నైజమని, రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఈ విషయం తెలుసునని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం ఆచంట మండలం వల్లూరులో ఎన్నికల శంఖరావంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆశీస్సులు తీసుకొన్నారు. అయిదేళ్లులో ప్రజలకు అందించిన సంక్షేమాన్ని, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లు అభ్యర్ధించారు. రెండూ ఓట్లూ ఫ్యాన్ గుర్తుకే వేసి పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్ధులను గెలిపించాలని కోరారు. నిన్న మొన్నటి వరకూ వలంటీర్లను మానసిక క్షోభకు గురి చేసిన చంద్రబాబు నేడు కొత్త పల్లవి అందుకొన్నారన్నారు. గోనే సంచులు మోసే ఉద్యోగం అంటూ వలంటీర్లను కించ పరిచారన్నారు. దీంతో పాటు డేటా చోరీ, కిడ్నాప్‌లు అంటూ చంద్రబాబు, వారి కూటమి నాయకులు నిత్యం దూషించడంతో పాటు, ఎన్నికల కమీషన్‌కు పిర్యాదు చేసి వలంటీర్లును ప్రజా సేవ నుంచి దూరం చేసారన్నారు. నేడు వలంటీర్లును మభ్యపెట్టడానికి ప్రయత్నాలు ప్రారంభించారన్నారు. వ్యవస్థను పునః ప్రారంభిస్తామంటూ,జీతాలుపెంచుతామంటూ నమ్మబలుకుతున్నారన్నారు. వలంటీర్లు ఎవరూ చంద్రబాబు మాట నమ్మే స్థితిలో లేరన్నారు. చంద్రబాబు నిజస్వరూపం రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరూ గ్రహించారన్నారు. ఎన్నికుయుక్తులు, ఎన్ని మోసపూరిత వ్యూహాలు పన్నినా ప్రయోజనం



ఉండదన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ మరోసారి సీఎం జగన్‌కు పట్టడం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనంద్ ప్రకాష్,రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ చైర్మన్ మేడిడి జాన్సన్, ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ బొక్కా అరుణ,ఎంపిపి పూతినీడి వెంకటేశ్వరరావు, ఏ.ఎం.సి చైర్మన్ చిల్లే లావణ్యఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారాం,సొసైటీ చైర్మన్ నారిన వీర వెంకట సత్యనారాయణ, ఎంపిటిసి ఏడిద రామలక్ష్మి, మైలే ఏసురత్నం, ఏనుగుపల్లి వర ప్రసాద్, కంబాల భాస్కర్ రావు,బొక్కా శ్రీను, మాజీ ఎంపిటిసి పెచ్చెట్టి సత్యనారాయణ,బూలా ప్రసాద్ ,రాగాన శ్రీను, మట్టా శ్రీమన్నారాయణ ,గాజులపాటి కాంతారావు, కాంద్రేకుల శ్రీను ముత్యాల నాగేశ్వర రావు, మొల్లేటిరామకృష్ణజక్కంశెట్టిచంటి పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో రంజాన్ వేడుకలు

**చింతలపూడి,మేజర్‌న్యూస్:** మతాలకు అతీతంగా సర్వమత సహనాన్ని పాటించాలని చాటిచెబుతూ స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ ఇస్లామిక్ చంద్రమాన క్యాలెండర్ లో తొమ్మిదో నెలలో మొదలవుతుంది అలాగే రంజాన్ ను రమదాన్ అని పిలుస్తారనీ అలాగే ఈదుల్ ఫితర్ అని కూడా అంటారు అని ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారని దానధర్మాలు చేస్తారని పండుగ అనేది ఏ మతానికి కులానికి సంబంధించిన కావచ్చు దాని వెనుక అద్భుతమైన సందేశం ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే రంజాన్ పండుగ వెనుక కూడా మానవాళికి మంచి చేసే ఉద్దేశం ఉంది అని ఇది క్రమశిక్షణను దాతృత్వాన్ని ధార్మిక చింతనను ప్రజలకు బోధిస్తుందని ముస్లింల మత గ్రంథమైన ఖురాన్ ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారు అందుకే ఈ మాసం ముస్లింలకు అత్యంత పవిత్ర మాసమని ఆయన తెలిపారు

ముస్లింల పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ అవతరించింది రంజాన్ నెలలోనే సమస్త మానవాళికి మార్గం దేశంగా కులాల గ్రంధాన్ని





అందించినందుకు కృతజ్ఞతతో ముస్లింలు నెలరోజులు విధిగా ఉపవాసాలు ఆచరిస్తారని ఉదయం సూర్యోదానికి ముందు నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకు ఈ ఉపవాస దీక్ష ఉంటుందని ఈ సమయంలో పచ్చి మంచినీళ్లు కూడా తాగకుండా నిష్టగా ఉంటారని ఆశలకు కోరికలకు కళ్ళెం వేస్తారని ఆత్మను పరిశుభ్రం చేసుకుంటారని మంచి పనులు దానాలతో పుణ్యం సంపాదించుకునేందుకు పోటీ పడతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అక్బర్ అలీ రంజాన్ పండుగ విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమానికి రీజనల్ ఇంచార్జ్ ఉదయ భాస్కర్ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు సురేష్ దీన్ మధుబాబు ఏవో రవీంద్ర ప్రైమరీ ఇంచార్జ్ ఝాన్సీ ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ రాజేశ్వరి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### చింతపరు గ్రామంలో ఎన్నికలపై అవగాహన సదస్సు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** మండలంలో చింతపర్రు గ్రామమునందు, కళాకారులచే ఓటర్లను చైతన్యపరిచే విధంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన సదస్సు లో ప్రజలకు వివరించారు, ఈ కార్యక్రమంలో పాలకొల్లు స్వీప్ నొడల్ ఆఫీసర్, ఎంపీడీవో,యం.అనుపమ, ఈవో పిఆర్‌డి వైభవతి, వివిధ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు,

### అందుబాటులో పశువుల చికిత్స మందులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని ఆర్బికేలో ప్రాధమిక పశు వైద్యానికి సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని జిల్లా పశు సంవర్ధక శాఖ జెడి డా.జి. నెహ్రూబాబు తెలిపారు. జిల్లాలో 537 ఆర్బికేలు ఉండగా అందులో పశువుల సంఖ్యను బట్టి 317 ఆర్బికే క్లస్టర్‌గా ఏర్పాటు చేసి పశువైద్య సహాయకులను శాశ్వత ప్రాతిపధికన నియమించడం జరిగింది. అదే విధంగా వీటి ద్వారా ఇందులో 2900 మెట్రిక్ టన్నులు సమీకృత దాణా, 180 మెట్రిక్ టన్నుల విత్తనాలు, 85 దాఫ్ కట్టర్లు రైతులకు సరఫరా చేయడం జరిగిందని జెడి తెలిపారు.

### తల్లి తండ్రులలో చైతన్యం రావాలి



ఏలూరు,మేజర్‌న్యూస్ : మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ,మహిళా సాధికారిక అధికారి కేవివిఎల్ పద్మావతి,డిసిపిఓ డాక్టర్ సిహెచ్.సూర్య చక్రవేణి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు చట్టపరమైన చర్యలు,శిక్షలు గురించి అనేక అవగాహన సదస్సులు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేస్తున్నప్పటికీ తల్లిదండ్రులు ఆడపిల్లల బాధ్యత వదిలించుకోవాలనే ఉద్దేశంతో బాల్య వివాహాలు చేస్తున్నారు. వీటిని అరికట్టడానికి తల్లిదండ్రులలో చైతన్యం రావాలి ఆడపిల్లంటే భయపడకుండా వారిని బాగా చదివించి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సహించాలి. ఈ 2 రోజుల్లోనే 12 బాల్యవివాహాలు నిలుపుదల చేయడం జరిగింది అని తెలిపారు. బాల్యవివాహాలు చేస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే 1098 కానీ 9491063810కి తెలియజేయాలని తెలిపారు.

### 20 లీటర్ల నాటు సారా,1500 లీటర్ల బెల్లం ఊట స్వాధీనం

**టీ.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ఎస్ఐబి ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, డిస్టిక్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఎస్ఐ ఇంటిలిజెన్స్ వింగ్ వైట్ మురళీధర్,ఏఎస్ఐ పూర్ణ హెడ్ కానిస్టేబుల్ సింగ్ పోలీస్ కానిస్టేబుల్స్ వెంకట్,సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు టీ.నర్సాపురం మండలం బంధం చర్ల గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న సారా తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించారు. 20 లీటర్ల నాటు సారాన్ని,1500 లీటర్ల బెల్లం ఊటను స్వాధీనం చేసుకుని బెల్లం ఊట ధ్వంసం చేసి సారా తయారీకి ఉపయోగించే ప్లాస్టిక్ డ్రమ్ములను,ఇతర సామాగ్రిని చింతలపూడి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులకు స్వాధీనం చేశారు. తదుపరి విచారణ కొరకు చింతలపూడి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ డి ప్రసాద్‌కి స్వాధీనం చేసినట్లుగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ తెలిపారు.



## పోలవరంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### జిల్లా కాంగ్రెస్ ఎస్‌సి నాయకులు రాజారత్నం

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:**పోలవరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డికి బహుమతిగా ఇస్తామని ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కే రాజారత్నం అన్నారు. బుధవారం మండలంలోని రాచన్న గూడెం లో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లి రాంబాబు ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లి కిషోర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాజారత్నం మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం గానీ, ప్రస్తుత వైకాపా ప్రభుత్వం గాని నిర్వాసితులకు న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రానికి నిర్వాసితులను అక్కున చేర్చుకుంటామన్నారు. అదే విధంగా ప్రత్యేక హెూదా, వికలాంగులకు రూ.6వేలు పింఛన్, రైతు రుణమాఫీ లాంటి తొమ్మిది హామీలను



అమలు చేస్తామన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. పోలవరంలో కాంగ్రెస్ సీట్ గెలుపు కోసం తామంతా సమిష్టిగా కష్టపడి గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆశావాహులు పైదా పోతురాజు, కంగాల పోసి రత్నం, బండి విజయభాస్కర్, బాడిస బుజ్జి దొర, నాయకులు వడ్డీ రఘు, మడకం వీరయ్య, కుక్కునూరు మండల అధ్యక్షులు గజ్జి రాజులు, బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు చిడిపి కుటుంబరావు, పోలవరం మండల అధ్యక్షులు కే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలో చేరిన 50 కుటుంబాలు

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** దెందులూరు మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా వైసిపికి కంచుకోటగా నిలిచిన మేదినరావు పాలెం గ్రామానికి చెందిన దాదాపు 50 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అధికారం అంటే చింతమనేని ప్రభాకర్‌లాగా ప్రజల పట్ల ఎంతో భాధ్యత గా భావించాలి కానీ, దెందులూరులో వైసిపి నాయకులు మాత్రం తమ అహంభావంతో చేస్తున్న అక్రమాలు, అవినీతి పాలనను చూసి సహించలేకే తామంతా వైసిపి పార్టీని వీడి తెలుగు దేశం పార్టీలో చేరుతున్నట్లు మేదినరావు పాలెం గ్రామస్థులు తెలిపారు. దుగ్గిరాలలోని నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు గారపాటి రంగయ్య, తానంకి శరత్ కుమార్, తానంకి రాధాకృష్ణ (పండు), తానంకి సత్యనారాయణ (కొండ), కొమ్మన మురళి కృష్ణ, కొమ్మన ప్రసాద్,గూడపాటి భీష్మ, సరిపోల్ల రంగారావు, గూడపాటి చిన్న భీష్మ,



తాళ్లూరి రమేష్ తదితర నాయకులను చింతమనేని ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని, క్లస్టర్ ఇంచార్జీ పరసా వెంకటరావు సహా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అబద్ధాలను అతి సునాయాసంగా చెప్పే జగన్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అబద్ధాలను అతి సునాయాసంగా పదేపదే చెబుతూ, అందుకు తగ్గట్టుగా నటిస్తూ, ఇతరులను నమ్మించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది అందెవేసిన చెయ్యి అని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.. ప్రస్తుత ఎన్నికల్లో కూటమి విజయం ఖాయమని అన్ని సర్వేలు తేటతెల్లం చేస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో సైకో సీఎం జగన్ అబద్ధాలు వల్లిస్తూ ప్రజలను నమ్మించే స్థాయికి దిగజారిపోయారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఏలూరు16వ డివిజన్ కొబ్బరితోట రామాలయం వీధి వద్ద బుధవారం సాయంత్రం నిర్వహించిన



ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు..ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ ఊడచైర్మన్ దంపతులు మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం పాల్గొన్నారు. తనకు ఒక అవకాశం ఇస్తే ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్,టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ చోడే వెంకటరత్నం,డివిజన్ ఇంచార్జ్ శ్రీకాకుళం రమేష్ టీడీపీ జనసేన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్డీఏ అభ్యర్థులు కామినేని, మహేష్ యాదవ్‌ని గెలిపించండి

**కైకలూరు,మేజర్‌న్యూస్:** కైకలూరు మాజీ సర్పంచ్,తెలుగుదేశం పార్టీ నాయకులు తెంటు నాగేశ్వరరావు,జనసేన పార్టీ నాయకులు మైగాపుల రామాంజనేయులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ – భారతీయ జనతా పార్టీలు బలపరచిన కైకలూరు నియోజకవర్గ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్, ఏలూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి ఓటర్లకు వివరించి టిడిపి



అధికారంలోకి వస్తే పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. వీరాబత్తిన సుధ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అక్రమ కేసులు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు అని ఈ ప్రభుత్వం పోవాలి చంద్రబాబు నాయుడు రావాలి అన్నారు. మహిళ అధ్యక్షురాలు శీలం కృష్ణవేణి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలకు ఆత్మగౌరవం ఉండేది, అలాగే సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదని ఆమె తెలియజేశారు. నియోజకవర్గ టిడిపి యస్.సి సెల్ ప్రధాన కార్యదర్శి ఈదా వెంకటస్వామి, సమయం ఏసుబాబు, కొటికలపూడి సుబ్బారావు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు జూట్ మిల్లు మూసివేత దారుణం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఇప్పటికే ఏలూరు జూట్ మిల్లు మూసివేత తో 2 వేల మందికి పైగా కార్మికులు ఉపాధి కోల్పోయారని,ఇప్పుడు మళ్లీ కొత్తూరు జూట్ మిల్లు మూసివేయడం దారుణం అని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల జనసేన అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ కొత్తూరులో మిల్లు మూసివేత వల్ల మరో 2వేల మందికి పైగా కార్మికులు నష్టపోతారని వివరించారు. ఏలూరు జూట్ మిల్లు మూసేసిన సమయంలో ఆళ్లనాని ఉపముఖ్యమంత్రిగా ఉన్నారని,యాజమాన్యంతో మాట్లాడి అది మూతపడకుండా చేయలేకపోయారని ఆరోపించారు. ఇప్పుడు కొత్తూరు జూట్ మిల్లు విషయంలోనైనా యాజమాన్యంతో మాట్లాడి మిల్లును మూతపడకుండా చేసి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మిల్లు మూసివేతకు యాజమాన్యం చెబుతున్న కారణం సహేతుకం కాదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని మిల్లును తెరిపించే ప్రయత్నం చేయాలని రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేశారు.




### 17న జరిగే శ్రీ సీతా రామ కళ్యాణనికి రావాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక వన్ టౌన్ 3 డివిజన్ లో వేంచేసినయున్న రామాలయంలో ఈ నెల 17వ తేదీ బుధవారం నిర్వహించే శ్రీ సీతా రామ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే ఆళ్ల నానిని ఆహ్వానించారు. ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,ఆలయ కమిటీ పైలా కనకరావు,స్థానిక మహిళలు ఎమ్.ఎల్.ఏ. క్యాంప్ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్.ఎల్. ఏ.ఆళ్ల నానిని తప్పక పాల్గొన వలసిందిగా కలసి ఆహ్వానించారు.

### పతుల కోసం సతుల పాట్లు





పాలకొల్లు,మేజర్‌న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల కోసం వైసిపి, తెలుగుదేశం పార్టీల అభ్యర్థులైన నిమ్మల రామానాయుడు, గుడాల శ్రీహరి గోపాలరావు భార్యలు మండుటెండలో ఎండను సైతం లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు, గెలుపు ఓటములు సహజం అయితే ప్రతిరోజు అనేక గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటింటికి తిరిగి తమ భర్తలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు,

### వి.ఆర్ కళా కేంద్రంలోఘనంగా ఉగాది వేడుకలు.



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** మంగళవారం సాయంత్రం బి.వి.ఆర్ కళా కేంద్రం తాడేపల్లిగూ డెం నందు జరిగిన నెలవారి సాంస్కృతిక సమాహారంలో భాగంగా శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథి గా గజల్ శ్రీనివాస్ హాజరయ్యారు. గొల్లపూడి వెంకట ద్వారకానాథ్ ని ఉగాది గౌరవ పురస్కారంతో, డాక్టర్ శ్రీమతి మాడభూషి జ్యోతి కుమారిని, వేమూరి శ్రీనివాస్ ని ఉగాది సాహితీ పురస్కారాలతో సత్కరించడం జరిగింది. ఎం జె ఎఫ్ జోన్ చైర్ పర్సన్ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ లయన్ శ్రీమతి ఆర్ ఆర్ రత్నకుమార్ ని, ఎం జె ఎఫ్ ఏరియా గవర్నర్ ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ లయన్ శ్రీమతి ఎం కృష్ణ కుమార్ ని ఉగాది సేవాపురస్కారాలతో సత్కరించారు. ఆర్ భాస్కర్ రావు డోలు వారి కుమారులు సన్నాయి మరియు తీడ జగదీష్ బృందం నాదస్వర కచేరితో కార్యక్రమం అలరించింది. బ్రహ్మశ్రీ పళ్లావఝల రామకృష్ణ శర్మ చే పంచాంగ పఠనం జరిగింది. ఆర్థిక సత్కార గ్రహీత రాజా తాతయ్యకి దాతల సహకారంతో అరవై వేల రూపాయలు సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బివిఆర్ కళాకేంద్రంవ్యవస్థాపకులుబుద్దాలవెంకటరామారావు సభాసభాధ్యక్షులు గా వ్యవహరించారు.

### మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ముచ్చిక సీత



**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ముచ్చిక సీత ఎంపిక పట్ల పోలవరం మండల కాంగ్రెస్ నాయకులు సంకురు బాబురావు, తోలేటి రఘు, మూర్తి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం దేవరగంది దేవరగొంది పునరావాస కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంకురు బాబూరావు నివాసం వద్ద పార్టీ మండల అధ్యక్షురాలు ముచ్చిక సీత అధ్యక్షతన మండల కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముచ్చిక సీత మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ అని, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూడా కాంగ్రెస్ లోనే ఉండి రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నేటికీ ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కారం కాలేదని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తుందని పార్టీ నాయకురాలు వైయస్ షర్మిల రెడ్డి ప్రతి ఒక్క నిర్వాసితులకు పరిహారాలు అందజేస్తుందని, రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు.